తెలుగు జాతీయ దినపత్రిక

అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :72 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ మంగళవారం 16 డిసెంబర్ 2025

-కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ

-రాష్ట్రవ్యాప్త నైపుణ్య గణనకు సహకరించాలని విజ్ఞప్తి

-రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు మద్దతు కోరిన లోకేశ్

-ఏపీలో ఏఐ మిషన్ వేగవంతానికి సాయంపై కీలక చర్చ

-లోకేశ్ వినతులకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి

ఏపీ ప్రాజెక్టులకు కేంద్రం అండ..

మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో లోకేశ్ కీలక భేటీ

రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపారు. కేంద్ర రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో ఆయన సమావేశమయ్యారు. రాష్ట్రంలో చేపట్టనున్న పలు కీలక ఐటీ, నైపుణ్యాభివృద్ధి ప్రాజెక్టులకు కేంద్రం మద్దతు ఇవ్వాలని కోరారు. లోకేశ్ విజ్ఞప్తులపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది.ఈ సమావేశంలో రాష్ట్రంలో చేపట్టనున్న నైపుణ్య గణన కోసం ఏఐ టెక్నాలజీతో రూపొందించిన 'నైపుణ్యం పోర్టల్' గురించి లోకేశ్ కేంద్ర మంత్రికి వివరించారు. ఇప్పటికే మంగళగిరిలో పైలట్ ప్రాజెక్ట్ నిర్వహించామని, ఎదురైన సవాళ్లను అధిగమించేందుకు ఏఐ ఆధారిత ఇంటర్వ్యూ విధానాన్ని ప్రవేశపెట్టామని తెలిపారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టబోయే ఈ బృహత్ కార్యక్రమానికి కేంద్రం సహాయం అందించాలని కోరారు.

అలాగే రాష్ట్రంలోని యువ పారిశ్రామికవేత్తల కోసం ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు కేంద్రం అండగా నిలవాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. కేంద్ర ఐటీ శాఖ పరిధిలోని '%వీవఱ్% స్టార్టప్ హబ్' ద్వారా మద్దతు అందించాలని కోరారు. ఇదే హబ్‌లో యానిమేషన్, ఏఆర్/వీఆర్ వంటి అత్యాధునిక టెక్నాలజీస్ కోసం ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు కూడా సహకరించాలని విన్నవించారు.ఇండియా ఏఐ మిషన్‌లో భాగంగా రాష్ట్రంలో కృత్రిమ మేధ (ఏఐ) విస్తరణను వేగవంతం చేసేందుకు మద్దతివ్వాలని కోరారు. ఈ భేటీలో లోకేశ్ వెంట కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఇతర ఎంపీలు కూడా ఉన్నారు.

2029 ఎన్నికల్లో పోటీ చేస్తాం: కవిత

-జాగృతిని రాజకీయ పార్టీగా మార్చే దిశగా సంకేతాలు

-గ్రామస్థాయిలో జాగృతి కమిటీలు ఏర్పాటు చేస్తామన్న కవిత

-కొత్త పార్టీ పేరుపై నెటిజన్ ప్రశ్నకు ఆసక్తికర సమాధానం

ఇది తమిళనాడు... ఇక్కడ బీజేపీ ఎప్పటికీ గెలవదు:

-ముఖ్యమంత్రి స్టాలిన్

-అహంకారం కలిగిన ఏ పార్టీకి అవకాశం రాదన్న స్టాలిన్

-అలాంటి ఏ రాజకీయ శక్తినైనా ప్రతిఘటిస్తామన్న స్టాలిన్

-బీజేపీ తమిళ ప్రజల ఆలోచనను ఎప్పటికీ అర్థం చేసుకోలేదని వ్యాఖ్య

అమరావతిలో 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' నిర్మాణం

గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని అపహాస్యం చేసింది

పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ మండలం పేరు 'వాసవీ పెనుగొండ'గా మార్పు

పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలపై విపక్షాల విమర్శలను తిప్పికొట్టిన సీఎం

తాడిపత్రిలో మళ్లీ రాజకీయ చిచ్చు పడి..

పెద్దారెడ్డికి జేసీ ప్రభాకర్ రెడ్డి సవాల్

-కేతిరెడ్డి ఫిర్యాదుపై స్పందించిన మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి

-అక్రమ నిర్మాణాలు నిరూపిస్తే కూల్చేందుకు సిద్ధమని ప్రకటన

-రేపు పెద్దారెడ్డి తండ్రి విగ్రహానికి వినతిపత్రం ఇస్తామన్న జేసీ

బాలు కేవలం గాయకుడే కాదు, బహుముఖ ప్రజ్ఞాశాలి

-ఎస్పీ బాలుకు అసలైన నివాళి అదే: మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

-హైదరాబాద్ రవీంద్రభారతిలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహావిష్కరణ

-ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

-ఆయన గళం సంగీత దర్శకులకు ఒక అక్షయపాత్ర అని ప్రశంస

-మన భాషా సంస్కృతులను కాపాడుకోవడమే ఆయనకు నిజమైన నివాళి అని పిలుపు

గాన గంధర్వుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి స్వర్గీయ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కాంస్య విగ్రహాన్ని భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సోమవారం ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఎస్పీబీతో తనకున్న అనుబంధాన్ని, ఆయన గొప్పతనాన్ని స్మరించుకున్నారు. అశేష ప్రజల అభిమానాన్ని పొందిన గొప్ప వ్యక్తి విగ్రహాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందని తెలిపారు.

బాలు కేవలం గాయకుడే కాదు, బహుముఖ ప్రజ్ఞాశాలి

ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ, బాలసుబ్రహ్మణ్యం కేవలం స్వర సార్వభౌముడు మాత్రమే కాదని, ఆయన గొప్ప సంస్కారవంతుడని, నిరాడంబరుడని కొనియాడారు. ఆయన గాత్రంలో నవరసాలు నాట్యం చేసేవని, ఆయన ఆలపించిన ప్రతీ పాట భావ జలపాతమని అభివర్ణించారు. "సంగీత దర్శకులు, గేయ రచయితలు ఏది కోరుకుంటే అది పలికించే ఒక అక్షయపాత్ర ఆయన గళం. ఎంతో మంది నటుల నటనా శైలికి, వారి హావభావాలకు అనుగుణంగా గాత్రధర్మాన్ని మార్చుకుని పాడటం ఆయనకు మాత్రమే సాధ్యమైంది" అని ప్రశంసించారు.బాలు కేవలం గాయకుడిగానే కాకుండా, డబ్బింగ్ కళాకారుడిగా, నటుడిగా, మార్గదర్శిగా తన బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించారని వెంకయ్యనాయుడు గుర్తుచేశారు. ఆయనలో ఒక గొప్ప వ్యక్తిత్వ వికాస నిపుణుడు ఉన్నారని, 'పాడుతా తీయగా' వంటి కార్యక్రమాల్లో చిన్నారులను ఆయన ప్రోత్సహించిన తీరు అద్భుతమని కొనియాడారు. కేవలం సంగీత పాఠాలే కాకుండా, వారికి జీవిత సత్యాలను బోధిస్తూ, వారిలో సంస్కార బీజాలు నాటేందుకు ప్రయత్నించారని వివరించారు.

చిన్నారులకు ఆయన చూపిన మార్గదర్శనం, పెద్దల పట్ల ఆయన చూపిన గౌరవం నేటి తరానికి ఆదర్శనీయమని వెంకయ్యనాయుడు అన్నారు. ఎస్పీబీ భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన పాటల రూపంలో చిరస్థాయిగా నిలిచి ఉంటారని పేర్కొన్నారు. మన భాషా సంస్కృతులను పరిరక్షించుకోవడమే మనం ఎస్పీబీకి ఇచ్చే నిజమైన, సార్థకమైన నివాళి అవుతుందని ఆయన పిలుపునిచ్చారు. ఈ గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక శాఖను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

అమరావతిలో 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' నిర్మిస్తాం

తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టిశ్రీరాములు ఆత్మార్పణ దినాన్ని ఇకపై అధికారికంగా 'డే ఆఫ్ శాక్రిఫైస్' (త్యాగాల దినం)గా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఆయన త్యాగానికి గుర్తుగా రాజధాని అమరావతిలో 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' నిర్మిస్తామని వెల్లడించారు. సోమవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన పొట్టిశ్రీరాములు ఆత్మార్పణ దినం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పొట్టిశ్రీరాములు కుటుంబ సభ్యులను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు.
ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ..
"బ్రిటిష్ వారిపై స్వాతంత్ర్యం కోసం, ఆ తర్వాత తెలుగు వారి ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయుడు పొట్టిశ్రీరాములు. పాలకుల వివక్షకు గురైన తెలుగు జాతికి ప్రత్యేక రాష్ట్రం కోసం 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించారు. ఆయన కృషితోనే 1953 అక్టోబరు 1న కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం, 1956 నవంబరు 1న ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డాయి. కొందరు ఈ తేదీలపై అనవసర రాజకీయం చేస్తున్నందునే, ఆయన ఆత్మార్పణ చేసిన రోజునే త్యాగాలకు గుర్తుగా నిర్వహించాలని నిర్ణయించాం" అని స్పష్టం చేశారు. పొట్టిశ్రీరాములు ఒక కులానికి చెందిన వ్యక్తి కాదని, యావత్ తెలుగు ప్రజల ఆస్తి, గుండె చప్పుడు అని కొనియాడారు.

పొట్టిశ్రీరాములు స్ఫూర్తిని భావితరాలకు అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని చంద్రబాబు తెలిపారు. అమరావతిలో స్మృతి వనంతో పాటు, చెన్నైలో ఆయన తుదిశ్వాస విడిచిన భవనాన్ని, నెల్లూరులోని నివాసాన్ని మెమోరియల్స్‌గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ గతంలో తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టిశ్రీరాములు పేరు పెట్టారని, తాను కూడా నెల్లూరు జిల్లాకు పొట్టిశ్రీరాములు పేరు పెట్టానని గుర్తుచేశారు.

మహా కుట్ర చేశారు
గత వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. "మూడు రాజధానుల పేరుతో మహా కుట్ర పన్నారు. అసలు రాజధానే లేకుండా చేసి ప్రపంచం ముందు రాష్ట్రాన్ని అపహాస్యం చేశారు. కనీసం రాజధాని పేరు చెప్పుకోలేని దుస్థితి కల్పించారు. కానీ ఇప్పుడు మన రాజధాని అమరావతి అని గర్వంగా చెప్పుకుంటున్నాం" అని అన్నారు.
వ్యవసాయంతో పాటు పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేస్తున్నామని, 18 నెలల్లోనే రూ.21 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని తెలిపారు.

పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల ఏర్పాటుపై వస్తున్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. ఈ విధానం వల్లే రహదారులు, విమానాశ్రయాలు అభివృద్ధి చెందాయని, ఇది పార్లమెంటరీ కమిటీ కూడా సమర్థించిన ఉత్తమ విధానమని అన్నారు. కాలేజీలు ప్రభుత్వ అజమాయిషీలోనే ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ మండలం పేరును 'వాసవీ పెనుగొండ'గా మారుస్తూ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. దీంతో ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు, మహిళలు ప్లకార్డులు ప్రదర్శించి ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యమిస్తూ, తెలుగు జాతిని దేశంలోనే అగ్రస్థానంలో నిలపడమే ఎన్డీఏ కూటమి లక్ష్యమని చంద్రబాబు పునరుద్ఘాటించారు.

2029 ఎన్నికల్లో పోటీ చేస్తాం

జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన రాజకీయ భవిష్యత్తుపై కీలక ప్రకటన చేశారు. 2029లో జరిగే ఎన్నికల్లో తాను కచ్చితంగా పోటీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఎక్స్ వేదికగా ఆమె నెటిజన్లతో 'ఆస్క్ కవిత' పేరుతో క్వశ్చన్ అవర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెటిజన్లు అడిగిన పలు ప్రశ్నలకు ఓపికగా సమాధానాలిచ్చారు.ఈ సందర్భంగా ఓ నెటిజన్.. "మీ కొత్త పార్టీ పేరు ఏంటి?" అని ప్రశ్నించగా, "ఎలా ఉండాలో మీరే చెప్పండి" అంటూ కవిత సమాధానమిచ్చారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించాయి. త్వరలోనే జాగృతి సంస్థ కార్యకలాపాలను గ్రామస్థాయి వరకు విస్తరిస్తామని, ప్రతి గ్రామంలో కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. జాగృతి సంస్థ ద్వారానే ఎన్నికల బరిలో నిలవబోతున్నట్లు పరోక్షంగా సంకేతాలు ఇచ్చారు.2047 నాటికి దేశ ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందించడమే తన జీవిత లక్ష్యమని కవిత పునరుద్ఘాటించారు. ఇదే తన విజన్, మిషన్ అని ఆమె పేర్కొన్నారు. కవిత తాజా ప్రకటనతో ఆమె భవిష్యత్ రాజకీయ ప్రణాళికలపై చర్చ మొదలైంది.

ఇది తమిళనాడు... ఇక్కడ బీజేపీ ఎప్పటికీ గెలవదు:

"ఇది తమిళనాడు. ఇక్కడ బీజేపీ ఎప్పటికీ గెలవలేదు. అహంకారం కలిగిన ఏ పార్టీకి ఇక్కడ అవకాశం లేదు. అలాంటి ఏ రాజకీయ శక్తినైనా మేం ప్రతిఘటిస్తాం" అని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత తమ లక్ష్యం తమిళనాడు అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇటీవల వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో స్టాలిన్ పైవిధంగా మాట్లాడారు.తిరువణ్ణామలై జిల్లాలో జరిగిన పార్టీ యూత్ వింగ్ నార్త్ జోన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అమిత్ షా లేదా సంఘ పరివార్ తమిళనాడులో విజయం సాధించలేరని అన్నారు. బీజేపీ తమిళ ప్రజల ఆలోచనను ఎప్పటికీ అర్థం చేసుకోలేదని ఆయన అన్నారు. ప్రేమతో మా వద్దకు వస్తే ఆలింగనం చేసుకుంటామని, అహంకారంతో వస్తే మాత్రం తలవంచే పరిస్థితి లేదని అన్నారు. బీజేపీని నేరుగా ఎదుర్కొని ఓడిస్తామని వ్యాఖ్యానించారు.బీజేపీ వరుసగా మూడవసారి జాతీయస్థాయిలో అధికారంలోకి వచ్చిన తర్వాత మితవాద శక్తులు దూకుడుగా వ్యవహరిస్తున్నాయని ధ్వజమెత్తారు. ఈ శక్తులు ప్రజలను మోసం చేయడానికి తియ్యని అబద్ధాలు చెబుతున్నాయని విమర్శించారు. అలాంటి వారితో పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. బీజేపీ ఎప్పటికీ తమిళనాడులో గెలవదని స్టాలిన్ అన్నారు. అందుకే అమిత్ షా చిరాకు పడుతున్నారని పేర్కొన్నారు.తమిళ భాషను, ప్రజలను రక్షించడంతో పాటు భారతదేశ వైవిధ్య, సమాఖ్య విలువలను కాపాడటం కూడా డీఎంకే బాధ్యత అని అన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా సైద్ధాంతిక యుద్ధం చేస్తున్న ఏకైక ప్రాంతీయ పార్టీ డీఎంకే మాత్రమే అన్నారు. గెలవడానికి ఇది బీహార్ కాదని, తమిళనాడు అని వ్యాఖ్యానించారు.

తాడిపత్రిలో మళ్లీ రాజకీయ వేడి..

అనంతపురం జిల్లా తాడిపత్రిలో రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి, వైసీపీ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. భూకబ్జా ఆరోపణలపై పెద్దారెడ్డి చేసిన ఫిర్యాదుకు జేసీ ప్రభాకర్ రెడ్డి గట్టిగా బదులిచ్చారు. ఆరోపణలు చేయడం కాదు, దమ్ముంటే వచ్చి అక్రమ నిర్మాణాలు ఎక్కడున్నాయో నిరూపించాలని పెద్దారెడ్డికి బహిరంగ సవాల్ విసిరారు.ఎర్ర కాలువ, రహదారి నిర్మాణంపై కేతిరెడ్డి పెద్దారెడ్డి రెవెన్యూ శాఖకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో జేసీ ప్రభాకర్ రెడ్డి స్పందించారు. "ఎర్ర కాలువ, రోడ్డు కోసం స్థల యజమానులతో మాట్లాడి ఏడు మీటర్ల స్థలాన్ని పంచాయతీరాజ్‌కు అప్పగించాం. నిధులు లేకపోవడంతో ఆ పనిని ఆర్ అండ్ బీ శాఖకు బదిలీ చేశారు. వారు సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చారు. ఆ ప్రాంతంలోని భూమి మొత్తం ప్రైవేటు వ్యక్తులదే. వారే 20 మీటర్ల స్థలాన్ని రోడ్డు కోసం వదిలి ప్లాట్లు వేసుకున్నారు" అని జేసీ వివరించారు.అయితే, ఇందులో అక్రమ ప్లాట్లు ఎక్కడున్నాయో పెద్దారెడ్డి వచ్చి నిరూపించాలని జేసీ డిమాండ్ చేశారు. ఈ ఆరోపణలను నిరూపించాలంటూ తమ కౌన్సిలర్లు రేపు ఉదయం పెద్దారెడ్డి తండ్రి విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తారని తెలిపారు. "పెద్దారెడ్డి వచ్చి ఏ నిర్మాణం అక్రమమని చూపిస్తే, దానిని కూల్చివేయడానికి నేను సిద్ధం" అని జేసీ ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు.

పేట మెయిన్ రోడ్ ఆక్రమణల తొలగింపుపై మీన మేషాలు లెక్కిస్తున్న ఆ నాలుగు విభాగాల అధికారులు

-ఆక్రమణల తొలగింపు ప్రక్రియ మాది కాదంటే మాది కాదంటూ తప్పించుకుంటున్న అధికార యంత్రాంగం- శ్రీ పాండురంగ స్వామి గుడి నుంచి వైజంక్షన్ వరకు మెయిన్ రోడ్డు

-ఇరువైపులా 100 వరకుఆక్రమిత దుకాణాలు-పట్టించుకోని పాలకులుచోద్యం చూస్తున్న సంబంధిత విభాగాల అధికారులు

-11 సర్వే నెంబర్లలో 14.56 ఎకరాల విస్తీర్ణంలో 2.1 కి.మీ (2100 మీటర్లు) పాడవు 70 అడుగుల వెడల్పుతో గతంలో జాతీయ రహదారికి కేటాయింపు

అక్షర విజేత పాయకరావుపేట :
రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత సొంత అసెంబ్లీ నియోజకవర్గం పాయకరావుపేట పట్టణ మెయిన్ రోడ్ ఇరువైపులా ఆక్రమణల తొలగింపు విషయమై సంబంధిత ప్రభుత్వ విభాగాల అధికారులు
(ఆర్ అండ్ బి, రెవెన్యూ,పంచాయతీ రాజ్,వివిఎంఆర్డిఏ)
మీన మేషాలు లెక్కించడం పట్ల సర్వత్రా పట్టణవాసుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.
పట్టణంలోని శ్రీ పాండురంగ స్వామివారి గుడి నుంచి జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న వైజంక్షన్ వరకు చాలా కాలం క్రితం ఇరువైపులా ఇటీవల కొంత మంది స్థలాలను ఆక్రమించుకుని 100 వరకు బడ్డీ కొట్లు, టీ తదితర చిల్లర దుకాణాలను నడుపుకుంటుండగా
వాటికి ఎటువంటి అనుమతులు లేకుండా విద్యుత్ మీటర్లను విడుదల చేయడం పట్ల
పట్టణ వాసుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. అయితే క్రమేణా పెరుగుతున్న పట్టణ జనాభా కారణంగా పట్టణంలో అనునిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది.
ట్రాఫిక్ రద్దీని ఎదుర్కొనేందుకు వీలుగా మెయిన్ రోడ్డు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించి రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని పట్టణవాసులు ఎప్పటినుంచో అధికారులు,ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకుంటున్న విషయం తెలిసిందే.
పట్టణంలో తరచూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నా
పాలకులు సహా సంబంధిత విభాగాల అధికారులు
చోద్యం చూస్తున్నారు తప్ప పట్టించుకునే నాధుడే కరువయ్యారన్న వేదనను పట్టణ వాసులు వ్యక్తం చేస్తున్నారు.పట్టణ వాసులు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యను దృష్టిలో పెట్టుకున్న స్థానిక ఎమ్మెల్యే, నియోజకవర్గ వాసి,రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత త్వరలో మెయిన్ రోడ్డు విస్తరణ చేపట్టనున్నట్లు తాజాగా ప్రకటించడంతో మరలా పట్టణవాసులలో
కొత్తగా ఆశలు చిగురించాయి.
మెయిన్ రోడ్డు విస్తరణ పనుల దృష్ట్యా ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించే విషయం పరిశీలించాలని హోం మంత్రి అనిత సంబంధిత విభాగాల అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే.
ఆక్రమణల తొలగింపు ప్రక్రియ మాది కాదంటే మాది కాదంటూ ప్రధానంగా రహదారులు మరియు భవనాల శాఖ,రెవెన్యూ, వీఎమ్ఆర్డిఏ, పంచాయతీరాజ్ విభాగాల అధికారులు
దోబూచులాడుకుంటూతప్పించుకుంటున్నట్లు
తెలుస్తోంది.ఈ రహదారి విషయమై గతంలోకి వెళ్తే,పట్టణంలో 1983 కి పూర్వం జాతీయ రహదారి ఏర్పాటు కోసం 11 సర్వే నెంబర్లలో 14.56 ఎకరాల విస్తీర్ణంలో 2.1 కి.మీ పొడవు (2100 మీటర్లు),70 అడుగుల వెడల్పుతో గతంలో భారత జాతీయ రహదారుల సంస్థ (ఎన్హెచ్ఎఐ) అప్పట్లో భూసేకరణ జరిపిన విషయం తెలిసిందే.
1983లో కొత్తగా జాతీయ రహదారి ఏర్పాటులో భాగంగా
ట్రాఫిక్ ను క్రమబద్ధకరించేందుకు వీలుగా ప్రత్యామ్నాయంగా తుని పట్టణం నుంచి పాయకరావుపేట
వరకు బైపాస్ రోడ్ ను ఏర్పాటు చేసి ఈ జంట పట్టణాల నుంచి వెళ్లే ట్రాఫిక్ ను
బైపాస్ రోడ్డుకు దారి మళ్లించిన విషయం తెలిసిందే. దరిమిలా
1987-88 ప్రాంతంలో ఈ రహదారిని పట్టణ వాసుల వినియోగార్థం
రహదారుల సంస్థ అప్పట్లో దీన్ని రహదారులు భవనాల శాఖకు అప్పగించారు. అప్పటి నుంచి ఈ రహదారి నిర్వహణ బాధ్యతలను ఆర్ అండ్ బి విభాగం ఇంజనీరింగ్ అధికారులు రహదారి పునరుద్ధరణ, మరమ్మత్తు పనులు చేపట్టేవారు.ఆ తర్వాత దీన్ని 2017 లో అప్పటి ఎమ్మెల్యే, ప్రస్తుత హోమ్ మంత్రి వంగలపూడి అనిత పట్టణ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా
పాయకరావుపేటజి
మెయిన్ రోడ్డు విస్తరణ కోసం ఆర్అండ్ బి ఆదీనంలో ఉన్న ఈ రహదారినివిశాఖ పట్టణ అభివృద్ధి సంస్థకు (వుడా) అప్పగించారు.అప్పట్లో రోడ్డు మార్జిన్ చిల్లర వర్తకులు న్యాయస్థానాన్ని ఆశ్రయించిన మీదట న్యాయపరమైన చిక్కులు తలెత్తడంతో అప్పట్లో ఈ రహదారి విస్తరణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి.
దానికి తోడు స్థానిక పంచాయతీ,విద్యుత్ శాఖ విభాగం అధికారుల అనాలోచిత,అసంబద్ధ విధానాలతో అప్పట్లో ఆక్రమిత బడ్డీ కొట్టు దుకాణాలకు అడిగిందే తడవుగా అడ్డుగోలుగా
విద్యుత్ మీటర్లు అమర్చిన విషయం తెలిసిందే. దీంతో ఆక్రమిత రోడ్డు మార్జిన్ వర్తకులు అక్కడ నుంచి కదలకుండా మొరాయిస్తుండడంతో మెయిన్ రోడ్డు విస్తరణ పనులు అధికారులకు పెద్ద తలనొప్పిగా పరిణమించింది.
పట్టణంలో గల మెయిన్ రోడ్డు విస్తరణ పనులు త్వరలోనే చేపట్టనున్నట్లు నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర హోం మంత్రి అనిత ఇటీవల ప్రకటించడంతో రోడ్డు విస్తరణ పనులు
ఎప్పుడెప్పుడా అని పట్టణవాసులుజికళ్ళు కాయలు కాసేలా
ఎదురు తెన్నులు చూస్తున్నారు.పట్టణ వాసుల మెయిన్ రోడ్డు ట్రాఫిక్ వేతలపై దృష్టికరించిన
రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఈసారి ఎలాగైనా పేట మెయిన్ రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలన్న గట్టి పట్టుదలతో ఉన్నట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.
దీనికి సంబంధించి ఇప్పటికే ఆమె విశాఖ మెట్రోపాలిటన్ ప్రాంతీయ అభివృద్ధి సంస్థ (విఎమ్ఆర్డిఏ) చైర్మన్ సహా ఆ విభాగం అధికారులతో మాట్లాడి
మెయిన్ రోడ్ విస్తరణకు
రూ.4.87 కోట్లతో ప్రతిపాదనలు కూడా
రూపొందించినట్లు తెలుస్తోంది.రాష్ట్రంలో
అధికార కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కాలం గడుస్తున్నప్పటికి
మెయిన్ రోడ్డు విస్తరణ విషయమై పాలకుల నుంచి స్పందన కరువవ్వడంతో
ఇప్పటికైనా రోడ్డు విస్తరణకు పీటముడి వీడేనా? అన్న మీమాంసలో పేట
పట్టణవాసులు (రూర్బన్ పంచాయతీ) సతమతమవుతున్నారు.
పట్టణ రహదారి విస్తరణ పనులను ఛాలెంజ్ గా తీసుకున్న హోమ్ మంత్రి అనిత చొరవతో మెయిన్ రోడ్డు విస్తరణ పనులకు వివిఎంఆర్డిఏ అధికార యంత్రాంగం సమాయత్తమవుతున్నట్లు టిడిపి వర్గాలు తెలిపాయి.
సాధ్యమైనంత త్వరగా పట్టణ రహదారి విస్తరణ పనులు చేపట్టి పట్టణ వాసులకు గిట్టుగా ఇవ్వాలన్న కృతనిశ్చయంతో హోం మంత్రి అనిత ఉన్నట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మెయిన్ రోడ్డు విస్తరణ పనులు ఎప్పుడా అని
ఎదురుచూస్తున్న పట్టణ వాసుల కల ఎప్పటికి నెరవేరునున్నదో వేచి చూడాల్సిందే !

రుచిలో దీనికి రాదు ఏదీ సాటి అరుకు బేంబో

చికెన్ కు లేదు పోటీ...

అక్షర విజేత అరకులోయ.

భోజన ప్రియ లకు నోరూరిస్తున్న అరకు బొంగు చికెన్ బొంగు చికెన్(బేంబ్ చికెన్) ఈ పేరు వింటే ఎటువంటి భోజనం ప్రియులకైనా నోరూరించక మానదు. ప్రస్తుత రెండు తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రాముఖ్యత పొందిన వంటకంగా బేంబో చికెన్ పాచుర్యం పొందింది. ఆహా ఏమి రుచి తినరా మైమరచి రోజు తిన్నావంటే మోజే తీరదులే అనే ఒక కవి చెప్పినట్లుగా పర్యాటకులు, స్థానికులు బేంబో చికెన్ రుచి కోసం అర్రులు చాస్తూ ఉంటారు. ఇంతటి ప్రాచుర్యం ప్రాముఖ్యత పొందిన బొంగు చికెన్ వంటకానికి పునాదిగా అరకు మన్య ప్రాంతాన్ని చెప్పవచ్చు. రెండు దశాబ్దాల క్రితం ఓ గిరిజనుడు ప్రయోగాత్మకంగా బొంగు చికెన్ వంటకాన్ని చేపట్టారు. తన ఇంటి పెరట్లో ఉన్న వెదురును బొంగులుగా చేసి ఆ బొంగులో ముందుగా మసాలా వేసి కలుపుకున్న చికెన్ చేర్చి బొగ్గుల మంట పొయ్యిపై కాల్చి తదుపరి ఆ వంటకాన్ని రుచి చూసి ఆ వంటకం మహోద్భుతంగా అమోఘంగా ఉండడంతో అరకు పర్యాటక ప్రాంతంలో ఈ వంటకాన్ని పర్యాటకులకు పరిచయం చేసి వారి మన్ననలను పొందాలని అరకు పేరు ప్రఖ్యాతలను ఇనుమడింప చేయాలని భావించిన గిరిజనుడు అరకులోయ ప్రాంతంలో పర్యాటకులు వచ్చి పోయే రహదారిలో బొంగు చికెన్ వంట కష్టాలను ప్రారంభించారు. మొదట్లో బొంగుతో చికెన్ ఏమిటనే పలు విమర్శలు ఎదుర్కొన్న దీని రుచి ఏ చికెన్ వంటకానికి లేకపోవడంతో రాను రాను బేంబో చికెన్ వంటకం అత్యంత ప్రచుర్యం సాధించింది. రెండు దశాబ్దాలకు తో ఒక స్టాల్ తో ప్రారంభమైన బెంభు చికెన్ నేడు వందల స్టాల్స్ను చేరుకుంది. అరకులోయ అందాలను దీక్షించడానికి వచ్చే వివిధ ప్రాంతాల పర్యాటకులు సందర్శిత ప్రాంతాల వీక్షణ కంటే బెంబో చికెన్ రుచి చూడడానికే అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. దీంతో అరుకు ప్రాంత బేంబో చికెన్ కు

విపరీతమైన గిరాకీ ఏర్పడింది. బేంబో చికెన్ ధర కాస్త ఎక్కువగానే ఉంటున్నప్పటికీ దాని అద్భుతమైన అమోఘమైన రుచితో చూస్తే ధర పెద్ద ఏమీ కాదని సందర్శకులు అంటున్నారు. ప్రస్తుతం విశాఖ అరకులోయ ప్రధాన రహదారిలో శివలింగపురం మొదలుకొని చాపరాయి జలపాతం వరకు ఎక్కడికక్కడ బొంగు చికెన్ స్టాల్స్ దర్శనమిస్తూనే ఉంటాయి. ఈ స్టాల్స్ లో అమ్మే చికెన్ వలన అనేక నిరుపేద గిరిజన నిరుద్యోగ కుటుంబాలు ఉపాధి పొందుతున్న అని చెప్పక తప్పదు. పర్యాటకులకు మధురమైన రుచిని అందిస్తూ, స్థానికులకు సైతం తమ అద్భుతమైన వంటకాన్ని రుచి చూపిస్తూ తాము కూడా ఉపాధి పొందుతూ కుటుంబాలను పోషించుకుంటూ అరకులోయ బాంబు చికెన్ ప్రాముఖ్యతను నాలుగు దిశల వ్యాపింప చేయడంలో అరకులోయ ప్రాంత గిరిజనుల ముందు ఉంటారని చెప్పవచ్చు. ఇక విశేషమేమిటంటే ఒకప్పుడు ఏజెన్సీ ప్రాంతానికే పర్యతమైన బొంగు చికెన్ నేడువిశాఖ,విజయవాడ, హైదరాబాదు వంటి ప్రముఖ నగరాలతో పాటు అనేక పట్టణాల్లోని స్టార్

హోటల్స్ లో ప్రత్యేక మెనూ గా మారింది ఈ వంటకం. ఈ వంటకంలో ప్రత్యేకత ఏమిటంటే కేవలం వెదురు బొంగులో మాత్రమే వంటకం చేయడం. వంటకం ప్రారంభించేముందు వెదురు బొంగు కు అడ్డాకుల తో మూత పెట్టడం వల్ల రుచి మరింతగా పెరుగుతుందని బొంగు చికెన్ వంటకం స్టాల్స్ నిర్వాహకులు చెబుతున్నారు. కేవలం మన్య ప్రాంతంలో మాత్రమే అసలు సిసలైన బొంగు చికెన్ లభిస్తుందని ప్రతి ఒక్కరు చెప్పుకోవడం గమనార్హం. పట్టణ ప్రాంతాల్లో స్టార్ హోటల్స్ లో బొంగు చికెన్ లభించిన అది అసలు సిసలు మన్యం రుచికి సాటి రాదని ఇక్కడ బైంబో చికెన్ కి పోటీ అసలు కానే కాదని ఈ ప్రాంతీయులు చెప్పుకుంటున్నారు. ఇక మరెందుకు ఆలస్యం అరకు బొంగు చికెన్ రుచి చూసేందుకు అరకులోయ విహారానికి వచ్చేద్దామా.. అద్భుత అందాల వీక్షణతో పాటు అమోఘ రుచిని అందించే బొంగు చికెన్వంట గాన్ని రుచి చూసి.. ఆస్వాదించి ఆనంద డోలికలలో తేలి ఆడుదాం. ఇక ఆలస్యం దేనికి రండి అరకు లోయకు క్యూ కట్టండి.

జాతర్ల లో సర్పంచ్ అభ్యర్థి నాగోరావ్ ప్రచారానికి విస్తృత ప్రజాదరణ.

అక్షర విజేత, బోథ్ ప్రతినిధి:

అదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని జాతర్ల గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ అభ్యర్థి ఆత్రం నాగోరావ్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఆయన జాతర్ల గ్రామంలో గడప గడపకు తిరుగుతూ ఓటర్లను ప్రత్యక్షంగా కలుసుకుని తనకు మద్దతు ఇవ్వాలని కోరారు.గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఆత్రం నాగోరావ్, తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేస్తానని తెలిపారు.ఈ ఎన్నికల్లో తనకు ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన గ్రామ ప్రజలను అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువకులు, మహిళలు పాల్గొని ఆయనకు మద్దతు తెలిపారు.

పల్నాడు జిల్లా షూటింగ్ బాల్ ఎంపికలు.

పల్నాడు జిల్లా చిలకలూరిపేట అక్షర విజేత

చిలకలూరిపేట మండలం జడ్పీహెచ్ఎస్ కావూరు నందు పల్నాడు జిల్లా షూటింగ్ బాల్ సీనియర్స్ విభాగంలో బాల బాలికలకు ఎంపికలు 16. 12. 2025 నా 2 గంటల సమయంలో జరుగుతయని పల్నాడు జిల్లా షూటింగ్ బాల అధ్యక్షులు చేబ్రోలు మహేష్ మరియు జిల్లా కార్యదర్శి షేక్ అమీర్ హుస్సేన్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిలకా ప్రసాద్ తెలిపినారు ఈ సెలక్షన్ లలో ఎంపిక అయినటువంటి వారు ఈనెల కర్నూలు జిల్లాలో 19. 20. 21 తేదీలలో జరగబోవు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు పాలు దలుచుకున్నవారు తప్పనిసరిగా వారి యొక్క ఆధార్ కార్డు ఒరిజినల్ మరియు నాలుగు పాస్పోర్ట్ ఫోటోలు తీసుకు రావలెను ఏమైనా ఇన్ఫర్మేషన్ కొరకు 7981558151 నెంబర్ కు సంప్రదించగలరు.

పెదమేడపల్లి గ్రామంలో మెరిసిన క్రీడా మాణిక్యం.

- పిడి రాజేష్ మాకు పెద్దన్నయ్య అంటూ ఆనందం వ్యక్తం చేసిన శ్రావణి.

అక్షర విజేత మెంటాడ:

మండలంలో గల పెద మేడపల్లి గ్రామంలో సాధారణ వ్యవసాయ కూలీ కుటుంబంలో పుట్టినప్పటికీ వివిధ క్రీడల్లో పలు పథకాలు సాధిస్తూ అందరి మన్ననలు పొందుతున్న కొయినాన శ్రావణి. తండ్రి కృష్ణ, తల్లి సన్యాసమ్మ,అన్నయ్య గౌరిశంకర్ లకే కాకుండా గ్రామానికి, పాఠశాలకు కూడా ఎంతో పేరు తెస్తూ ఇటీవల 11,12, 13 తారీకుల్లో ఆంధ్ర యూనివర్సిటీ పరిధిలో జరిగిన అథ్లెటిక్స్ జావలి త్రో విభాగంలో రెండవ స్థానం సంపాదించి కాంస్య పథకాన్ని కైసం చేసుకొందని కోచ్ చింతల రాజేష్ తెలియజేసారు. కోచ్ రాజేష్ మాట్లాడుతూ శ్రావణి ఆరో తరగతి

నుంచి ఆదర్శ పాఠశాలలో చదువుతూ కబడ్డీ ,జూడో అతలిటిక్స్ వంటి విభాగాల్లో ఎన్నో బహుమతులు సాధించిందని.రాష్ట్ర, జాతీయ స్థాయికి కూడా ఆడిందని ఈ క్రీడా కోటాలోనే ఎన్.సి.సి లో కూడా స్థానం సంపాదించి ప్రస్తుతం మహారాజా కాలేజీలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతూ ఆంధ్ర యూనివర్సిటీ తరపున గత రెండు సంవత్సరాల నుంచి జూడో అథ్లెటిక్స్ విభాగాల్లో రానించడం ఎంతో గర్వకారణమని ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ క్రీడల పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి 3 పర్సెంట్ స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు కల్పిస్తున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఇంకా మరెన్నో క్రీడలలో పాల్గొని ఎన్నో మెడల్స్ సాధించాలని గ్రామ ప్రజలు పెద్దలు హర్షం వ్యక్తం చేస్తూ శ్రావణి ను అభినందించారని తెలియజేశారు.

సి ఐ టి యు 18వ జాతీయమహాసభలను విజయవంతం చేయండి

అక్షర విజేత మెంటాడ:

డిసెంబర్ 31 నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరగనున్న సిఐటియు 18వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఎ పి స్టేట్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ జిల్లాచైర్మన్, సిఐటియు స్టేట్ కౌన్సిల్ సభ్యులు కాంతారావు కోరారు. సోమవారం హై స్కూల్ అంబేద్కర్ విగ్రహం వద్ద అఖిల భారత జాతీయ మహాసభల సందర్భంగా జెండాను కాంతారావు ఎగరవేశారు. ఈ సందర్భంగా అనేక ఏళ్లుగా కార్మిక చట్టాలపై పోరాటం చేసి విజయం సాధించారు. ప్రధాని నరేంద్ర మోడీ విధానాలు తన అనునీయులకు లాభం చేకూర్చే దిశగా ఉన్నాయి అన్నారు. సిఐటియు మహాసభలకు ప్రతి కార్మికుడుహాజరుకావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కౌలు రైతుల జిల్లా కార్యదర్శి రాకోటి రాములు, గిరిజన సంఘ మండల కార్యదర్శి తామరపల్లి సోములు. సిఐటియు మండల అధ్యక్షురాలు పొట్నూరు వరలక్ష్మి లతో పాటు గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

నాదెండ్ల ఎస్సైగా వెంకటేశ్వర రావు

నాదెండ్ల అక్షర విజేత

నాదెండ్ల నూతన ఎస్సై గా ఆర్. వెంకటేశ్వర రావు నేడు బాధ్యతలు చేపట్టారు. గత ప్రభుత్వంలో గ్రామ సచివాలయ ఉద్యోగిగా ఎంపికై, యడ్లపాడు మండలం ఉన్నవ గ్రామ సచివాలయంలో ఇంజనీరింగ్ సహాయకులుగా పనిచేస్తూ, ఈ ప్రభుత్వంలో ఎస్సైగా ఎంపికయ్యారు. సత్తెనపల్లి రూరల్ పోలీసు స్టేషనులో పిఎస్సైగా పనిచేస్తున్న ఈయనకు తొలి నియామకం నాదెండ్ల పోలీసు స్టేషను అయింది. ఈ సందర్భంగా స్టేషను సిబ్బంది ఆయన ఘన స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలిపారు. పలువురు గ్రామ సచివాలయాల సిబ్బంది వెంకటేశ్వరరావును కలిసి అభినందనలు తెలిపారు.

జీలుగుమిల్లి మండలం అంకన్నగూడెం పంచాయతీలో

'పల్లె పల్లెకు ఎమ్మెల్యే చిర్రి అన్నా'

కార్యక్రమాన్ని ప్రారంభించిన పోలవరం శాసనసభ్యులు శ్రీ చిర్రి బాలరాజు

అక్షర విజేత జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండలం అంకన్నగూడెం పంచాయతీలో 'పల్లె పల్లెకు ఎమ్మెల్యే చిర్రి అన్నా' కార్యక్రమాన్ని పోలవరం శాసనసభ్యులు శ్రీ చిర్రి బాలరాజు సోమవారం ప్రారంభించారు. గ్రామస్థాయిలో సమస్యలు లేకుండా చేయడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని తక్షణ పరిష్కారం చూపించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పంచాయతీ పరిధిలోని ప్రజలు పలు సమస్యలపై ఎమ్మెల్యేకు ఫిర్యాదులు సమర్పించారు. వాటిని స్వీకరించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యలను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు.అనంతరం గ్రామంలో క్రీడలను ప్రోత్సహించే దిశగా క్రీడాకారులకు వాలీబాల్ కిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శులు కరాటం సాయి, గడ్డమనగు రవికుమార్, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, జీలుగుమిల్లి సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు, కూటమి నాయకులు వెట్టి సింగరాజు, గోపి, శ్రీను, భాష, పద్దం వెంకటకృష్ణ, నాలి శ్రీను, కోలా మధు తదితరులు పాల్గొన్నారు.

పోర్టరీ సంతకాలు చేసేవాల్లె నేడు కోటి సంతకాల సేకరణ చేపట్టారు

అక్షర విజేత గోపాలపట్నం:: ఈ రోజు ప్రతిపక్షాలకు ఆరోపణలు చేసేందుకు ఏ విషయం దొరకక పి.పి.పి పద్ధతిలొ అభివృద్ధి చేస్తున్న మెడికల్ కాలేజీలను ప్రైవేటికరణ చేస్తున్నారంటూ పోర్టరీ సంతకాలు చేసెవాల్లు కోటిసంతకాల సేకరణ అంటున్నారని విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ఎద్దేవా చేసారు, సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైకాపా పాలనలొ రాష్ట్రం అదొగతి పాలయిందని అటువంటి రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం గాడిలొ పెట్టిందని అలాగే సంక్షేమం ఒకవైపు అభివృద్ధి ఒకవైపు కాకుండా రాష్టానికి పెట్టుబడులను ఆకర్షించె విధంగా చంద్రబాబు నాయుడు, లోకేష్ ల క్రుషి అమోఘం అని ఎమ్మెల్యే గణబాబు అన్నారు,ఈరోజు కోటి సంతకాల పేరిట ప్రజలందరికీ అవాస్తవాలు చెబుతూ వైకాపా చేస్తున్న నిర్వాకాలు మనం చూస్తున్నాము న్నారు,ప్రయివేటు భాగస్వామ్యం తొ పి పి.పి పద్ధతిలొ అత్యాధునిక వసతులతొ మెడికల్ కాలేజీలను ఈ ప్రభుత్వం అభివ్రుద్ధి చేస్తుంటె పి.పి.పి ముఖ్యంగా పేద విద్యార్థులకు మెడికల్ విద్య అందుబాటులోకి తేవడాని తీసుకున్న నిర్ణయం అని పి.పి.పి.మోడ్ అమలు చేయడం వల్ల రాష్ట్రంలో అధనంగా రెండు వందల ఇరవై సీట్లు విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయని అన్నారు,ఈ పి.పి.పి మోడ్ వల్ల విద్యార్థులకు అన్ని లాభాలె గాని నష్టాలులేవని , మెడికల్ కాలేజీల నిర్మాణాలు రెండెల్లలోనె పూర్తవడమె కాకుండా 1750 విద్యార్థులకు మెడికల్ సీట్లు లభించే అవకాశం ఉందన్నారు, గత ప్రభుత్వం చేసిన పద్ధతిలొ అయితే ఈ నిర్మాణాలు పూర్తవడానికె పదిహేనేళ్ళ సమయం పడుతుందని ప్రస్తుత జనరేషన్ కు ఈ కాలేజిలను అందించాలని కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని అన్నారు,అత్యంత అత్యాధునిక వసతులతో కాలేజీల నిర్మాణానికి పి.పి.పి మోడు అన్నదిఉపయోగపడుతుందని అన్నారు,

ప్రతీ పేదవాడికి మెరుగైన వైద్యం అందించాలని ద్యేయంగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఉందని దీనిని వైకాపా రాజకీయ కోణంలో చూస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తుందన్నారు, ప్రయివేటు భాగస్వామ్యం ఉన్నాకూడా నిర్వహణ అంతాకూడా ప్రభుత్వం చేపడుతుందని ఈ విధానం కాలేజీ ల నిర్వహణకు సహాయపడుతుందని ఇది ప్రతిపక్షాలు గ్రహించాలి అన్నారు, ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏవిధంగా రిజర్వేషన్ లు ఉంటాయె అదె విధంగా ఈ కళాశాలల్లో కూడా ఉంటాయని ముప్పై మూడు సంవత్సరాల తరువాత ప్రభుత్వ ఆధీనంలోకి ఈ కళాశాలలన్ని వస్తాయని ఎమ్మెల్యే గణబాబు తెలిపారు,జగన్ ప్రభుత్వం లొ ఈ అయిదు కాలేజీలకు ఎటువంటి నిదులు సమకూర్చలేదని కేంద్రప్రభుత్వం సమకూర్చిన నిదులతొనె పబ్బం గడిపారని తమ ప్రభుత్వ బడ్జెట్ లొ రూపాయికూడా పట్టలేదని అన్నారు,వైసిపి తమ స్వార్థం తొ ప్రజలలొ లేనిపోని అపోహలు కల్పిస్తుందని,మీ అబద్ధపు ప్రచారాలు నమ్మడానికి రాష్ట్ర ప్రజలు అమాయకులు కాదని ,ఈ పి.పి.పి విధానం వల్ల మెడికల్ కాలేజీలు అభివృద్ధి చెందడమే కాకుండా విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కలుగుతాయని ఇది వైకాపా నాయకులు గ్రహించాలని ఎమ్మెల్యే గణబాబు హితవుపలికారు,ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బొమ్మిడి రమణ,89 వ వార్డు అధ్యక్షులు, కొత్త పాలెం పిఎసిఎస్ చైర్మన్ బొడ్డేటి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

నెరవేరిన పవన్ మాట... విద్యార్థులకు ఆనందమే ప్రతిపూటా. : ప్రత్తిపాటి

చిలకలూరిపేట అక్షర విజేత

-విద్యార్థులకిచ్చిన మాట నిలబెట్టుకున్న ఉపముఖ్యమంత్రి

– పవన్ కల్యాణ్ బహూకరించిన పుస్తకాలు, కంప్యూటర్లు, రివాల్వింగ్ ఛైర్స్, బుక్ రాక్స్, విద్యార్థులకు అందజేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి, రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ ఎం.వీ.కృష్ణతేజ, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (మెగా పీటీఎం) సాక్షిగా విద్యార్థులకిచ్చిన మాటను ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిలబెట్టుకున్నారని, కేవలం పదిరోజుల్లో రూ.25 లక్షల సొంత నిధులతో 25 కంప్యూటర్లు, రివాల్వింగ్ ఛైర్స్, పుస్తకాలు, వాటిని పెట్టుకోవడానికి రాక్ లు అందించి విద్యార్థులకు ప్రతి పూటా ఆనందాన్ని అందించారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఆయన స్థానిక శారదా జిల్లాపరిషత్ హైస్కూల్ విద్యార్థులకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పంపించిన కంప్యూటర్లు, ఛైర్స్, పుస్తకాల్ని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ ఎం.వీ.కృష్ణతేజ, జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లాతో కలిసి అందజేశారు.

ఐఏఎస్ లు కృష్ణతేజ, కృతికా శుక్లాలను ఆదర్శంగా తీసుకోండి..

ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ఉన్నత స్థానానికి ఎదగాలనే లక్ష్యంతో చదవాలని, అబ్దుల్ కలాం, అంబేద్కర్ వంటి గొప్ప

వ్యక్తులతో పాటు, ఐఏఎస్ కృష్ణతేజ, కలెక్టర్ కృతికా శుక్లా వంటివారిని ఆదర్శంగా తీసుకొని తల్లిదండ్రులకు, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. అమ్మానాన్న ఆస్తులు లేకపోయినా, సరిగా తిండి తినకున్నా మీ చదువులకోసం తపన పడుతుంటారనే నిజాన్ని ప్రతి విద్యార్థి గుర్తించాలన్నారు.

పవన్ కల్యాణ్ గొప్పతనం గురించి ఎంత చెప్పినా తక్కువే.

మాట ఇస్తే నిలుపుకునే నాయకుడిగా పవన్ కల్యాణ్ పేరు పొందారని, ఆయన గొప్పతనం గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అవుతుందని ప్రత్తిపాటి తెలిపారు. మొన్నటికి మొన్న అంధ మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ దీపిక తమ గ్రామానికి సరైన రోడ్డులేదని చెప్పిన వెంటనే పవన్ కల్యాణ్ సాయంత్రానికే రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారన్నారు. విద్యార్థులు అడిగినవి వెంటనే అందిస్తేనే వారి విద్యాభ్యాసం బాగుంటుందనే గొప్ప ఆలోచనతో పవన్ కల్యాణ్ 10 రోజుల్లోనే చెప్పిన విధంగా అన్నీ

అందజేశారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. విద్యార్థులకు కంప్యూటర్ నేర్పేందుకు త్వరలోనే ఒక ఉపాధ్యాయుడిని నియమిస్తామని కలెక్టర్ చెప్పారన్నారు.

కార్యక్రమంలో ఆర్డీవో మధులత, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, జనసేన పార్టీ నాయకులు మండలనేని చరణ్ తేజ, ఎంఈవో, స్కూల్ ప్రధానోపాధ్యాలు రత్నా జ్యోతి, చైర్మన్ పిల్లి ధనలక్ష్మి, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

నగర మేయర్ ను కలిసిన బెహరా

అక్షర విజేత గోపాలపట్నం:: విశాఖ పశ్చిమ నియోజకవర్గం జనసేన నాయకులు బెహరా భాస్కరరావు సోమవారం నగర మేయర్ పీలా శ్రీనివాసరావు ను మర్యాద పూర్వకంగా కలిసారు,ఈ సందర్భంగా 91 మరియు 92 వార్డుల్లో గల సమస్యలు రోడ్లు, డ్రైనేజీలు, రిటైలింగ్ వాల్సు,అలాగె వీది లైట్లు సమస్యలు తెలియజేస్తూ వినతి పత్రం సమర్పించారు, బెహరా తొ పాటు వార్డు నాయకులు ధవళ మోహన్,ఇల్లపు సురేష్ ఉన్నారు.

పవన్ కళ్యాణ్ ఇచ్చిన మాట, కేవలం పది రోజులు తిరగకుండానే నెరవేరింది.. -మండలనేని చరణ్ తేజ

చిలకలూరిపేట అక్షర విజేత

జనసేన పార్టీ నియోజకవర్గ యువ నాయకులు మండలనేని చరణ్ తేజ , ఉప ముఖ్యమంత్రి ,పంచాయితీ రాజ్ శాఖా మంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీని నెరవేరుస్తూ శారదా హై స్కూల్ విద్యార్థులకు కంప్యూటర్లు, లైబ్రరీ పుస్తకాలను అందజేశారని తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని శారదా హై స్కూల్ నందు మీడియాతో మాట్లాడుతూ"పేరెంట్స్ డే మీటింగ్ రోజున, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా విద్యార్థులను అడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థులకు కావాల్సిన కంప్యూటర్లు మరియు లైబ్రరీ పుస్తకాలను తన సొంత డబ్బులతో ఇప్పిస్తానని ఆ రోజు కళ్యాణ్ హామీ ఇచ్చారు," అని చరణ్ తేజ తెలిపారు.పవన్ కళ్యాణ్ ఇచ్చిన మాట, కేవలం పది రోజులు తిరగకుండానే నెరవేరిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు , పంచాయితీ రాజ్ శాఖా కమిషనర్ కృష్ణ తేజ ఐఏఎస్, కలెక్టర్ కృతిక శుక్ల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా ఆనందకరమని చరణ్ తేజ ఈ సందర్భంగా తెలిపారు.

పేదల ఆరోగ్య రక్షణకు ముందుకొచ్చే వారికి ఎప్పుడూ సహకరిస్తాం : ప్రత్తిపాటి

-పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించిన ప్రత్తిపాటి.

చిలకలూరిపేట అక్షర విజేత

– ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి.. ఆస్టర్ రమేశ్ హాస్పిటల్స్ సంయుక్తంగా నిర్వహించనున్న కంటి %d% గుండె వైద్య శిబిరం గోడపత్రికలు, కరపత్రాలు ఆవిష్కరించిన మాజీమంత్రి

– పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించి, ఆయన త్యాగాన్ని స్మరించుకున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి, కూటమినాయకులు.

పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ముందుకొచ్చే ప్రముఖ ఆసుపత్రులు, వైద్యులు, స్వచ్ఛంద సంస్థలకు తమ వంతు సహాయ సహకారాలుంటాయని, పేదల ఆరోగ్య రక్షణకు ప్రత్తిపాటి ఫౌండేషన్ ఎనలేని ప్రాథాన్యత ఇస్తోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కూటమినాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించిన ప్రత్తిపాటి.. శంకర కంటి ఆసుపత్రి, ఆస్టర్ రమేశ్ హాస్పిటల్స్ సంయుక్తంగా ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 40వ ఉచిత మెగా కంటి, గుండె వైద్యశిబిరం

గోడపత్రికలు, కరపత్రాలు ఆవిష్కరించారు.

ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 40వ ఉచిత మెగా కంటి, గుండె వైద్య శిబిరం

పురుషోత్తమపట్నంలోని శ్రీ షిరిడీ సాయి మందిర ప్రాంగణంలో 21వ తేదీన నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్న ప్రత్తిపాటి.. శంకర కంటి ఆసుపత్రి, రమేశ్ హాస్పిటల్స్ కు చెందిన అనుభవజ్ఞులైన వైద్యసిబ్బంది వైద్యసేవలు అందిస్తారని చెప్పారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ పేదలకోసం నిర్వహిస్తున్న 40వ ఉచిత వైద్య శిబిరం నిర్వహణకు సహకరించేందుకు ముందు కొచ్చిన శంకర కంటి ఆసుపత్రి, ఆస్టర్ రమేశ్ హాస్పిటల్స్ నిర్వాహకుల్ని ప్రత్తిపాటి ప్రత్యేకంగా అభినందించారు

అమరజీవి త్యాగం.. అజరామరం..

తెలుగుజాతికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలన్న గొప్ప ఆశయంతో తన జీవితాన్ని త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగనిరతి అజరామరమని ప్రత్తిపాటి కొనియాడారు. మనకంటూ ఒక రాష్ట్రం ఉండాలనే ధృఢ సంకల్పంతో ఆయన చేసిన పోరాటం భావి తరాలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమేనని ప్రత్తిపాటి చెప్పారు.

కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు కంచర్ల శ్రీనివాసరావు, తోట బ్రహ్మస్వాములు, బత్తినేని శ్రీనివాసరావు, కొత్త కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు , తెలుగు మహిళా నాయకులు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వాట్సాప్ గవర్నెన్స్ (మన మిత్ర) ద్వారా ఎఫ్ ఐ ఆర్ డౌన్ లోడ్ సౌకర్యం...

- పల్నాడు జిల్లా ఎస్పీ బి కృష్ణారావు ఐపిఎస్ .

పల్నాడు జిల్లా అక్షర విజేత

వాట్సాప్ గవర్నెన్స్ వినియోగాన్ని మెరుగుపర్చాలనే ఉద్దేశంతో గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఫిర్యాదుదారులను వాట్సాప్ గవర్నెన్స్ (మన మిత్ర) ద్వారా ఎఫ్ఐ ఆర్ ప్రతులను డౌన్‌లోడ్ చేసుకునే విధంగా సదుపాయం కల్పించడం జరిగింది.

ఎఫ్ ఐ ఆర్ నమోదు అయిన అనంతరం, ఫిర్యాదుదారులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే వాట్సాప్ ద్వారా ఎఫ్ ఐ ఆర్ కాపీని సులభంగా పొందవచ్చునని ఎస్పీ తెలిపారు.

ఎఫ్ ఐ ఆర్ డౌన్‌లోడ్ చేసుకునే విధానం:

. ఎఫ్ ఐ ఆర్ నమోదు అనంతరం, ఎఫ్ ఐ ఆర్ కాపీని వాట్సాప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఫిర్యాదుదారికి తెలియజేయాలి.

. ఫిర్యాదుదారు 95523 00009 నంబర్‌ను తన మొబైల్‌లో సేవ్ చేసి "హి అని సందేశం పంపాలి.. అనంతరం వాట్సప్ కు వచ్చినటువంటి లింకు ద్వారా పోలీసు సేవలను సెలెక్ట్ చేసుకుని

పోలీస్ సర్వీస్ డౌన్లోడ్ ఎఫ్ఐఆర్ ఎంపికను ఎంచుకోవాలి

అవసరమైన వివరాలను(జిల్లా,పోలీస్ స్టేషన్, ఎఫ్ ఐ ఆర్ నెంబర్ సంవత్సరం) నమోదు చేసిన వెంటనే, వాట్సాప్ ద్వారానే ఎఫ్ ఐ ఆర్ కాపీని తక్షణమే డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.ఈ సౌకర్యాన్ని పల్నాడు ప్రజలు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపిఎస్ తెలిపారు.

ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు కి ఘన నివాళులు అర్పించిన పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపీఎస్

పల్నాడు జిల్లా అక్షర విజేత

ఆంధ్ర రాష్ట్ర అవతరణకు తన ప్రాణాలను త్యాగం చేసిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతిని ప్రతి సంవత్సరం డిసెంబర్ 15వ తేదీన "ఆత్మార్పణ దినం"గా ప్రకటిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు, డిసెంబర్15. 2025 పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘన నివాళుల కార్యక్రమం నిర్వహించబడింది. పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపీఎస్ అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది రెండు నిమిషాలు మౌనం పాటించి అమరజీవికి తమ గౌరవాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ పొట్టి శ్రీరాములు , తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆంధ్ర ప్రజల ఆకాంక్షల సాధనకై అహింసాయుత దీక్షతో పోరాడి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానుభావుడని అన్నారు. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు బాటలు వేసినవాడిగా, ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి పెట్టిన త్యాగశీలిగా ఆయనను కొనియాడారు.మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ వంటి ఆదర్శాలను జీవితాంతం ఆచరించిన వ్యక్తిగా శ్రీ పొట్టి శ్రీరాములు జీవితం ప్రతి తరానికి ఆదర్శమని ఎస్పీ పేర్కొన్నారు. ఆయన త్యాగం వల్లనే నేటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రూపుదిద్దుకుందని తెలిపారు.అకుంఠిత దీక్ష, నిస్వార్థ సేవ, లక్ష్య సాధన పట్ల అచంచలమైన పట్టుదల, కార్యదక్షత, అలుపెరుగని పోరాటం వంటి గొప్ప గుణాలను అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జీవితం మనకు బోధిస్తుందని, పోలీస్ సిబ్బంది సహా ప్రతి పౌరుడు వాటిని తమ జీవితాల్లో ఆచరించాలని ఎస్పీ సూచించారు. ముఖ్యంగా యువత ఆయన త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవ, దేశ సేవ దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు ఎం టి ఆర్ ఐ యువరాజు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నూతన వధూవరులు అనిల్ కుమార్ - సంగీత లను ఆశీర్వదించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ..

వేలూరు అక్షర విజేత

చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు చెల్లి నాగభూషణం కుమారుడి వివాహం వేలూరు గ్రామంలోని థామస్ మెమోరియల్ క్రీస్తు కరుణాలయం (%ూజూజ%) వేలూరు ప్యారిష్ నందు జరుగుచుండగా ఆ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులు అనిల్ కుమార్ – సంగీత లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ..

ఈ వేడుకలో వారి వెంట సాతులూరి కోటి,నార్నె హనుమంతరావు ,రావూరి దాసు కొప్పుల దినకర్ లింగాల విజయ్ యాదవ్ తదితరులున్నారు.

కోట రామచంద్రపురం కేంద్రముగా పోలవరం జిల్లా ఏర్పాటు చేయాలి.

- ఏలూరు జిల్లా కలెక్టర్ కు సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ వినతి.

బుట్టాయగూడెం . అక్షర విజేత.

పోలవరం నియోజకవర్గంలో ఉన్న మండలాలు మరియు నాన్ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న ఆదివాసి గిరిజన గ్రామాలను షెడ్యూల్ ప్రాంతంలో కలుపుతూ పోలవరం జిల్లా ఏర్పాటు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రజా ప్రతినిధులు మరియు వైయస్సార్ సి పి పార్టీ ప్రజా ప్రతినిధులు సోమవారం పి జి ఆర్ ఎస్ లో కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల పరిషత్తు ఉపాధ్యక్షులు గుగ్గులోతు మోహన్ రావు మరియు అలివేరు సర్పంచ్ కారం లక్ష్మి లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్విభజన లో భాగంగా రంపచోడవరం డివిజన్ ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయడం, దానికి పోలవరం పేరు పెట్టడం సరికాదని అన్నారు. పోలవరం నియోజకవర్గంలో మండలాలను మరియు నాన్ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న గిరిజన గ్రామాలను కలుపుతూ ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలని జిల్లా కేంద్రముగా కోట రామచంద్రపురం ఐటిడిఏ ను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే పోలవరం నియోజకవర్గంలో చింతూరు డివిజన్లో ఉన్న కొన్ని మండలాలను బుట్టాయిగూడెం మండలంలో మరియు జీలుగుమిల్లి మండలంలో నివాస గ్రామాలు వ్యవసాయ భూములను సేకరిస్తున్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాల ప్రజలు వచ్చి ఉన్నారని వారు తెలిపారు.ఈ నేపథ్యంలో జనాభాగా పరంగా చూసుకున్న ఓటర్లు గాని, జనాభా కానీ చాలా ఎక్కువ మందితో పోలవరం నియోజకవర్గం ఉంటుందని అలాంటి నియోజవర్గాన్ని ఒక జిల్లాగా ఏర్పాటు చేయడం శాస్త్రీయం గా అవసరమని వారు వ్యాఖ్యానించారు. అందుకే ప్రజా ప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా పోలవరం నియోజకవర్గం జిల్లా ఏర్పాటు కోసం కలెక్టర్ కు పి జీ ఆర్ ఎస్ లో వినతి పత్రం ఇచ్చామని , రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచన చేసి పోలవరం నియోజకవర్గాన్ని ప్రత్యేక జిల్లా గా ఏర్పాటు చేసి ఆదివాసి గిరిజన ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని వారు ప్రభుత్వాన్ని కోరారు . ఈ కార్యక్రమంలో కోర్స గంగరాజు, కెచ్చేల ముక్క రెడ్డి, తెల్లం సింహాచలం, ఎంపీటీసీ పోసి బాబు పాల్గొన్నారు.